TIMES OF VARTHA (29-01-24)FFF_times of varha main (13-2).qxd 1/29/2024 6:30 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 29 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 204 | పేజీలు 07 | వెల : 6/-

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి**

**పీడిత్ అధికార్ యాత్రలో ఎమ్మెల్సీ కవిత**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు బీసీ కుల గణన చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లలో అంతర్భాగంగా ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని, కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్ దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన 'పీడిత్ అధికార్ యాత్ర' ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓబీసీల అనైక్యతను ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలు వారికి దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు.

**కాంగ్రెస్ ఓబీసీలకు న్యాయం చేయలేదు**

అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీలకు న్యాయం చేయని కాంగ్రెస్ ఇప్పుడు మిగతా 6లో..

## కులగణనతో అణగారిన వర్గాలకు న్యాయం



న్యూఢిల్లీ : తెలంగాణలో కులగణన నిర్ణయం అణగారిన వర్గాల న్యాయానికి తొలిమెట్టు అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కులగణనకు ఏర్పాట్లు జరుగుతుండటంపై ఆయన ట్విట్టర్ ద్వారా స్పందించారు. కులగణనపై నిర్ణయం తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏ సమాజానికి అయినా సామాజిక, ఆర్థిక ఆరోగ్యం తెలియకుండా సరైన ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి వర్గానికి సమానమైన భాగస్వామ్యం ఉండేలా చూడడానికి కులగణన ఒక్కటే ఏకైక మార్గమని రాహుల్ అభిప్రాయ పడ్డారు. న్యాయం దిశగా తొలి అడుగు వేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు.

## బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనంటూ దుష్ప్రచారం

**కేటీఆర్‌పై బీజేపీ నేత కె.లక్ష్మణ్ విమర్శ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : అధికారం కోల్పోవడంతో మతిభ్రమించిన మాజీ మంత్రి కేటీఆర్... బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనంటూ దుష్ప్రచారం చేస్తున్నారని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్ మండిపడ్డారు. ఓటమి కుంగుబాటులో కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబ అవినీతి, అహంకారం కారణంగా ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారే తప్ప, అది కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఎన్నికల్లో ఉచితాలు, గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఆదివారం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి జనసేనతో పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేసి పది సీట్లు సాధిస్తామనే ధీమా వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించి, అవినీతి సొమ్మును కక్కించి ప్రజలకు పంచుతామన్న కాంగ్రెస్ నాయకుల గొంతులు మూగబోయాయని విమర్శించారు. అవినీతి ఆరోపణలున్న అధికారుల తోనే కాంగ్రెస్ మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీలు రెండూ తోడుదొంగల వంటివని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టాలని కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని లక్ష్మణ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి ఆయనే.. కూటమే కొత్తది

**బిజెపి మద్దతుతో ప్రమాణస్వీకారం**

**కమలం నుంచి ఇద్దరు డిప్యూటీ సిఎంలు**

**మొత్తం మీద ఎనమండుగురితో కొలువు**

**ఘట్‌బంధన్‌తో తెంచుకుని రాజీనామా**

**కాషాయంతో వియ్యంతో పదవీస్వీకరణ**

**గంటల వ్యవధిలోనే మారిన రంగులో పీఠంపై**



పాట్నా : ఆదివారం ఉదయం రాజీనామా, కొద్ది గంటల వ్యవధిలోనే బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా , జెడియు అధినేత నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. సిఎం ఆయన రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి సిఎం గా బాధ్యతలు తీసుకున్నారు. రోజుల తరబడి సాగిన రాజకీయ ఉత్కంఠ, ఎన్‌డిఎ , ఇండియా కూటమి బలాబలాల బేరీజుల విశ్లేషణల నడుమ ఆయన ఎట్టకేలకు బిజె పి సారధ్యపు ఎన్‌డిఎ మద్దతుతో తిరిగి బీహార్ పీఠం అధిష్టించారు. ఆదివారం ఉదయం రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ రాజ్‌భవన్‌లో బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా ఇతర సీనియర్ నేతల సమక్షంలో నితీశ్‌తో ప్రమాణం చేయించారు. బిజెపి నేతలు సామ్రాట్ చౌదరి, మాజీ స్పీకర్ విజయ్‌కుమార్ సిన్హాలు కూడా కేబినెట్ మంత్రులుగా ప్రమా ణం చేశారు. వీరికి ఉపముఖ్యమంత్రి పదవులు కట్టబెట్టారు. వీరితో పాటు జెడియు నుంచి విజయ్‌కుమార్ చౌదరి, వీరేంద్రయాదవ్, శ్రవణ్‌కుమార్ , వీరికి తోడుగా మాజీ సిఎం జితన్ రామ్ మాంజీ సారథ్యపు హిందూస్థాన్ అవామ్ మోర్చాకు చెందిన సంతోష్ కుమార్ సుమన్ , ఇండిపెండెంట్ లెజిస్లేటర్ సుమిత్ సింగ్‌లతో కూడా గవర్నర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. ఈ విధంగా సిఎం నితీశ్, ఇద్దరు ఉపముఖ్యమంత్రులు కలిపితే ఈ రోజు మంత్రులుగా ప్రమాణం చేసిన వారు మొత్తం మీద ఎనమండుగురు అయ్యారు. బిజెపితో జెడియు కుదుర్చుకున్న ముందస్తు ఒప్పందం, అధికార మార్పిడిలో భాగం గా మంత్రుల నియామక ప్రక్రియ జరిగింది. ఈ క్రమంలోనే బిజెపికి చెందిన వారు ఇరువురు ఉపముఖ్యమంత్రు లు అయ్యారు. తరువాతి దశలో ఇరు పార్టీలకు చెందిన వారు మరికొందరు మంత్రులు అవుతారని వెల్లడైంది. ఇప్పుడు జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇప్పటివరకూ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ఆర్జేడీ నేత, లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్, అసెంబ్లీ లో ఏకైక అత్యధిక సంఖ్యాబలం ఉన్న ఆర్జేడీ నుంచి ఎవ రూ హాజరుకాలేదు. జెడియు ద్రోహానికి పాల్పడింది. ప్ర జలు ఎన్నికలలో నితీశ్‌కు తగువిధంగా బుద్ధిచెపుతారని తేజస్వీ సామాజిక మాధ్యమంలో స్పందించారు. ఇంతటితో ఆట ముగియలేదు. తమకైతే ఇదిఆట ఆరంభమే అని తేజస్వీ తెలిపారు. అంతకు ముందు తేజస్వీ అన్న తేజ్ ప్రతాప్ యాదవ్, లాలూ కూతురు , తేజస్వీ అక్క రోహిణి ఆచార్య కూడా నితీశ్‌ను ఫిరాయింపుదార్ల ప్రతీక అని, ఊసరవెల్లి అని విమర్శించారు. మహాఘట్‌బంధన్‌కు వెలుపలి నుంచి మద్దతు ఇస్తూ వచ్చిన సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కూడా కుమార్‌పై నిప్పులు చెరిగింది. ద్రోహి అని మండిపడింది. ఫేస్‌బుక్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య స్పందించారు. దీర్ఘకాలిక సిఎంను ఇప్పుడు బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి పావుగా వాడుకొంటోందన్నారు.

**ప్రధాని అభినందనలు**

ఆదివారం ప్రమాణం స్వీకారం చేసిన సిఎం నితీశ్‌కు , ఉప ముఖ్య మంత్రులు సామ్రాట్ , సిన్హాలకు ప్రధాని మోడీ శుభాభినందనలు తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం బీహారీలకు మరింత అంకిత భావంతో సేవలు అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీహార్‌లో కొత్తగా నియు క్తమైన కొత్త ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తుందని ఆశాభావం ప్రకటించారు.

**ఆదివారం చకచకా జరిగిన పరిణామాలు**

ఉదయం జెడియు ఎమ్మెల్యేలతో నితీశ్ భేటీ . రాజీనామా నిర్ణయం వెల్లడి, ఆ తరువాత పదిగంటల ప్రాంతంలో గవర్నర్ వద్దకు వెళ్లి రాజీనామా సమర్పణ. మధ్యాహ్నం 3 తరువాత తిరిగి సిఎంగా ప్రమాణస్వీకారం . మొత్తం సభ్యులు 243. జెడియు సంఖ్యాబలం 44, బిజెపి 78, ఒక్క ఇండిపెండెంట్ ఎమ్మెల్యే, మాంజీ సారధ్యపు హామ్ పార్టీ సభ్యులు నలుగురు. కాగా ఆర్జేడీ 79 మంది సభ్యులతో ఏకైక అత్యధిక బలమున్న పార్టీగా ఉంది. కాంగ్రెస్‌కు 19 మంది సభ్యులు ఉన్నారు. వామపక్షాలకు సమిష్టిగా 16 మంది సభ్యులు ఉన్నారు. ఈవిధంగా జెడియు రహిత మహాఘట్‌బంధన్‌కు బలం 114 మంది ఎమ్మెల్యేలు. అయితే ప్రభుత్వ స్థాపనకు అవసరం అయిన మెజార్టీ సంఖ్యకు వీరికి ఎనిమిది మంది సభ్య లు తక్కువగా ఉన్నారు.

**ఘట్‌బంధన్‌లో నా పరిస్థితి బాగాలేదు**

తనకు మహాఘట్ బంధన్‌లో పడటం లేదని, కాంగ్రెస్ వైఖ రి ఘోరంగా ఉందని, అందుకే రాజీనామాకు దిగానని నితీశ్ తెలిపారు. 18 నెలల క్రితమే నితీశ్ మహా ఘట్‌బంధన్‌లో చేరి సిఎం అయ్యారు. గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు రాజీనామా సమర్పించిన తరువాత నితీశ్ విలేకరులతో మాట్లాడారు. తనతో కలిసి ఇంతకు ముందటివరకూ పనిచేసిన పార్టీలు ఒక్కటైతే తరువాత మిగతా 7లో..

## రాముని పాలనే రాజ్యాంగ నిర్మాతలకు ప్రేరణ

**రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ ఎనలేనిది**

**కోట్లాది మందిని సంఘటితం చేసింది**

**మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ : అయోధ్యలోని రామ మందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కోట్లాది మందిని సంఘటితం చేసిందని, దేశ సమైక్య బలం ఆ ఉత్సవం సమయంలో ద్యోతకమైందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం చెప్పారు. ఈ ఏడాది తొలి మన్ కీ బాత్‌లో మోడీ తన అభిప్రాయాలు వెలిబుచ్చుతూ, శ్రీరాముని పాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తిదాయకం అయిందని తెలిపారు. 'అందుకే అయోధ్యలో క్రితం సోమవారం (22న) 'దేశానికి దేవుడు', 'జాతికి రాముడు' అని మాట్లాడాను' అని ఆయన చెప్పారు. అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవం కోట్లాది మంది ప్రజలను సంఘటితం చేసిందని ప్రధాని చెప్పారు. 'ప్రతి ఒక్కరి భావన అదే. ప్రతి ఒక్కరి భక్తి అదే. మిగతా 6లో..

## గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలి

**ప్రత్యేకాధికారుల పాలన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్రంలోని గ్రామపంచాయితీల కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతున్నందున తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి, ప్రత్యేక అధికారులను నియమించాలని, కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలెన్నుకున్న పాలకవర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలనను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. '73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయితీలకు విధిగా ప్రతీ ఐదేండ్లకొకసారి ఎన్నికలు జరిపి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను మిగతా 7లో..

## పోయింది అధికారమే.. పోరాట పటిమ పోలేదు

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : బిజెపిని కాంగ్రెస్ నిలువరించలేదని, కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని నిలువరించగలదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. సిరిసిల్ల జి ల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదివారం నియోజకవర్గ స్థాయి పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధిగా ఎంపికైన వారు ప్రజల కోసం కాకుం డా ధర్మం కోసం పనిచేస్తామంటే ఎలా అని నిలదీశారు. ధర్మం కోసం పనిచేసే వారు కాశీలో మఠం స్థాపించుకుని రాజకీయాలు బంద్ చేసి ధర్మం కో సం పనిచేయాలని కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎంపిగా బండి సంజయ్ నియోజకవర్గంలోని ఒక్క గుడికైనా నిధు లు తెచ్చారా అని ప్రశ్నించారు. కనీసం ఒక్క బడినైనా సాధించారా అని నిలదీశారు. సిరిసిల్ల, జ మ్మికుంట నేతన్నల కోసం మెగా పవర్‌లూమ్ క్లస్ట ర్ కావాలంటే పట్టించుకోలేదని అన్నారు. సిరిసిల్ల మీదుగా కరీంనగర్ వెళ్లే రైలు మార్గం ముందుకు సాగే చర్యలేమైనా తీసుకున్నారా అన్నారు. నియోజక వర్గంలోని ఒక్క గ్రామంలో తిరుగలేదని, ప్ర భుత్వ అధికారిక కార్యక్రమాల్లో కూడా బండి సం జయ్ పాల్గొనలేదని కెటిఆర్ విమర్శించారు. ఎం పి లాడ్స్ 5 కోట్ల రూపాయల్లో సిరిసిల్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు.

కెసిఆర్‌ను తిట్టుడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప బండి సంజయ్‌కు ఏమీ తెలియదన్నారు. దేవుడి పేరుతో ఓట్లు అడగడం కాదు.. ఏంచేశారో చెప్పాలన్నారు. కెసిఆర్ నిజమైన హిందువని, యాదాద్రి దేవాలయాన్ని నిర్మించారని, కరీంనగర్‌లో పదెకరాల స్థలంలో 25 కోట్ల రూపాయలతో శ్రీవేంకటేశ్వరాలయం నిర్మించారని, అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బిజెపి లోపాయికారి ఒప్పందాలు చేసుకుని కొన్నిచోట్ల బిజెపి, మరికొన్నిచోట్ల కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను నిలుపుతాయని, దీనివల్ల తమ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నాయని అన్నారు. బిఆర్ఎస్‌ను వంద మీటర్ల లోతులో బొందపెడతానని మూడడుగులు కూడా లేని రేవంత్ రెడ్డి అంటున్నారని, అది ఎందరో తీస్‌మార్‌ఖాన్‌ల వల్లే కాలేదు.. బుడ్డర్‌ఖాన్ (రేవంత్ రెడ్డి) వల్ల ఏమవుతుందని అన్నారు. వాన పాములు కూడా అప్పుడప్పుడు నాగుపాములవుతాయన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో అని తిరుగుతుంటే దేశమంతా కాంగ్రెస్ చోడో అంటున్నారని అన్నారు. ఇండియా కూటమిలో నుండి పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, ఢిల్లీ నుండి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ నుండి భగవంత్ సింగ్ మాన్, కేరళ నుండి పినరయి విజయ్, బీహార్ నుండి నితీష్‌కుమార్ తప్పుకున్నారని, అందువల్ల బిజెపిని నిలువరించే శక్తి కాంగ్రెస్‌కు లేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. వామపక్ష నేతలు, బిజెపి వ్యతిరేక శక్తులు కూడా ఆలోచించాలని అన్నారు. ఎన్నికల్లో ఓటమి, గెలుపు సహజమని, మళ్లీ ప్రజలు మనలను ఆశీర్వదించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. మార్పు కావాలని కోరుకున్నవారు ఇప్పుడు నెత్తినోరు కొట్టుకుంటున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి తాను అసెంబ్లీకి వెళ్లగానే బావ, బావమరదులు (కెటిఆర్, హరీష్‌రావు) నిలదీశారని చెప్పుకున్నారని మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-01-2024


## చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని పట్టణ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా,ఆ పోటీల్లో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు పలు క్రీడల్లో బహుమతులు సాధించారన్నారు. జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో 15 శ్రీ చైతన్య బ్రాంచ్ లకు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో పట్టణ పాఠశాల చెందిన విద్యార్థులు విక్రమ్ ఆదిత్య, గౌరవ్ లు క్యారమ్ సీనియర్స్ డబుల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారన్నారు. చదరంగం బాలికల సీనియర్ విభాగంలో శ్రీనిధి మొదటి బహుమతిని కైవసం చేసుకుందని తెలిపారు.అదేవిధంగా 4x100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలికల విభాగంలో సాయి శ్రీజ,సమీక్ష, వైష్ణవి, శ్రీహర్ష ప్రథమ బహుమతి సాధించగా,4x100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలుర విభాగంలో రాహుల్ ప్రణవ్, పవన్, చుంచు రీతీష్ లు బహుమతి సాధించగా, 100 మీటర్ల పరుగు పందెంలో రాహుల్ ప్రణవ్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడన్నారు.పోటీలో గెలుపొందిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల విద్య సంస్థల డైరెక్టర్, చైర్మన్ లు మల్లంపాటి శ్రీ విధ్య, శ్రీధర్ లు, ఏజిఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పట్టణ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, పిఇటీ లు రమేష్, ఏఓ ఇర్ఫాన్ లు అభినందించారు.

# జిల్లా మహిళా క్రీడాకారులు

# అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం

**జిల్లా జడ్జ్ సునీత కుంచాల**

**అండర్-13 ఖేలో ఇండియా ఫుట్బాల్ టోర్నీ**

**విజేత డెక్కన్ డైనమాస్**

**జిల్లా కేర్ ఫుట్బాల్ అకాడమీ జట్టు**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

జిల్లా మహిళా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన అండర్ 13 ఖేలో ఇండియా బాలికల టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి జిల్లా జడ్జి సునీత కుంచాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఉమెన్స్ కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ ప్రదర్శించిన గౌరవ వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న వారిలో అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, ఫుట్బాల్ క్రీడాకారిణి గుగులోత్ సౌమ్య, బాక్సింగ్ లో నిఖత్ జరీన్, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ లను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలతోపాటు చదువులో సైతం రాణించాలని కోరారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న మహిళా క్రీడాకారులు ఆత్మ రక్షణ కోసం జూడో, కరాటే లాంటి క్రీడల్లో సైతం తర్ఫీదును పొందాలని తెలియజేశారు. అంతర్జాతీయ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కేర్ ఫుట్బాల్ అకాడమీ చైర్మన్ నరాల సుధాకర్ , కోచ్ గొట్టిపాటి నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ బ్రెజిల్ ఫుట్బాల్ లీగ్ లో సౌమ్య.. రాష్ట్ర కార్యదర్శి పాల్గుణ రాష్ట్ర ఫుట్బాల్ సంఘం కార్యదర్శి జి. ఫాల్గుణ మాట్లాడుతూ అంతర్జాతీయ బ్రెజిల్ ఫుట్బాల్ లీగ్ లో ఉమ్మడి రాష్ట్రాలలో మొదటి మహిళా క్రీడాకారినిగా గూగుల్ సౌమ్య ప్రాతినిధ్యం వహిస్తుందని కొనియాడారు. అంతర్జాతీయ ఐదల్ ఫుట్బాల్ టోర్నీలలో తెలంగాణ నుంచి 9 మంది క్రీడాకారులు ఆడడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ ఫుట్బాల్ కార్యదర్శిగా తలెత్తుకు తిరుగుతున్నాను అంటే మహిళా క్రీడాకారులే అని ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుట్బాల్ రాష్ట్ర బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ ఖేలో ఇండియా క్రీడా పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించడం గర్వకారణమని, ఖేలో ఇండియా తరఫున అండర్ 13, అండర్ 15, అండర్ 17 క్రీడాకారులను ఎంపిక చేసి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని నిరంతరం మైదానంలో శిక్షణ తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ కు మైదానాన్ని కేటాయించిన ఉమెన్స్ కళాశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఖేలో ఇండియా అండర్ 13 టోర్నీ విజేతగా డెక్కన్ డైన మస్ జట్టు, రన్నరప్ జట్టుగా జిల్లా కేర్ ఫుట్బాల్ అకాడమీ లు నిలిచాయి. విజేత జట్టుకు రూ.30 వేల నగదు, రన్నర్ అప్ జట్టుకు రూ.20వేల నగదు తోపాటు ట్రోఫీ, మెడల్స్ ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జ్ సునీత కుంచాల చేతుల మీదుగా అందజేశారు. టోర్నీ బెస్ట్ గోల్ కీపర్ గా అక్షర ఫుట్బాల్ క్లబ్, బెస్ట్ డిఫెండర్ గా ఇషిత హైదరాబాద్ ఫుట్బాల్ క్లబ్, రోహిత రెడ్డి బెస్ట్ మిడ్ ఫీల్డర్ గా డెక్కన్ డైనమస్, ఎమర్జింగ్ ప్లేయర్స్ గా ఫాతిమా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్బాల్ సంఘం కార్యదర్శి జి. ఫాల్గుణ, రాష్ట్ర బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, డాక్టర్ కవిత రెడ్డి, జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఫరూఖ్, జావిద్, తెలంగాణ ఫుట్బాల్ అకాడమీ జాయింట్ సెక్రెటరీ కేకే రెడ్డి, ఫరూక్, మహిళా కళాశాల సెక్రెటరీ పద్మనాభ రెడ్డి, మహిళా కళాశాల మేనేజ్మెంట్ సభ్యులు మహేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ భారతీ రెడ్డి, వివిధ అకాడమీలా కోచ్ లు హరి, విజయ్, ఆదర్శ్, వినోద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మానిక్ బండార్ వి డి సి ఎన్నిక.



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.**

మాక్లూర్ మండల మానిక్ బండార్ కమిటి గ్రామ అభివృద్ధి కమిటీని ఆదివారం గ్రామస్తులు ఎన్నుకున్నారు.వి డి సి అధ్యక్షులుగా సంపత్ వినోద్, కార్యదర్శిగా నర్సామొల్ల లక్ష్మన్, గౌరవ అధ్యక్షులుగా ఎం రాయి సింగ్, ఉపాధ్యక్షులుగా అర్జున్ సింగ్, కృష్ణమోహన్, సంయుక్త కార్యదర్శిగా రాస అరుణ్, క్యాషియర్ గ దమ్మాయి అనీల్, ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పాడతామని అన్నారు.

## మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా**

శనివారం రోజు నిర్వహించిన మాత శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ సందర్భంగా మైనార్టీ గురుకుల బాలికలపాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు లేబర్ ఆఫీసర్ శ్రీ పల్నాటి యోహాన్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ప్రథమ బహుమతి కుమారి అదీనా మహదీన్ ఏడో తరగతి.మరియు విద్యార్థులు వివిధ రంగాల్లో ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది ఈ సందర్భంగా ప్రతి విద్యార్థినిలను ముఖ్య అతిథి అభినందించడం జరిగింది

## ఇసుక అక్రమ రవాణాను నిలువరించేలా చర్యలు

**టీఎస్ఎంపిడిఎస్ పిఓ తారక్ నాథ్ రెడ్డి**



**టైమ్స్ అఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

జిల్లాలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఇసుక క్వారీల నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీఎస్ఎంపిడిఎస్ పిఓ తారక్ నాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లాలో ఇసుక క్వారీ నుండి రవాణా చేస్తున్న లారీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్వారీల వద్ద ఇసుక లోడ్ చేసుకుని వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి, వే బిల్లులను, వాహన పత్రాలను వివరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణాను నిలువరించేందుకు వాహనాలు ఇసుకను రవాణా చేస్తున్న సమయంలో వాటిని తనిఖీ చేసి,లారీల వేబిల్లులను,వాహన పత్రాలను, వాటి బరువులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రవాణా చేస్తున్న లారీలలో అధికంగా లోడు ఉంటే 2వేల రూపాయల జరిమానా,జీరో బిల్లుతో రవాణా చేస్తే 50వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని, అదేవిధంగా ఇసుక అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో టీఎస్ ఎంపిడిఎస్ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**చావా దుర్గ భవాని.**



**టైమ్స్ అఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండల శాఖ పదవ మహాసభ ఆదివారం యూటీఎఫ్ భవన్లో జరిగిన మహాసభలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని పాల్గొని మాట్లాడుతూ విద్యా రంగంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్నటు వంటి పోస్టులు భర్తీ చేయాలని, పదోన్నతులు బదిలీలు విషయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకు రావాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మరియు మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ విషయాలపై తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం సమస్యలు తీర్చాలని తెలియజేశారు.మండల శాఖ నూతన కమిటీ ఈ మహాసభలో చింతకాని మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా తోటకూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఉదారపు నాగేశ్వరావు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా మందడపు రామ నరసింహా రావు, మన్నేపల్లి విజయలక్ష్మి కోశాధికారిగా కారుమంచి జయకర్ కార్యదర్శులుగా భాగ్య,సుధాకర్ రావు, రమణ, నరసింహారావు,వాసు,విజయలక్ష్మి మండల ఆడిటర్ తలగాని వెంక టేశ్వరరావు ఎన్నికయ్యారు.

## కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి) డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి ని నియమించడం జరిగిందని యూనియన్ బెల్లంపల్లి రీజి యన్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలోని ఏ ఐ టీ యూసి కార్యా లయంలో ఆదివారం యూని యన్ సమావేశాన్ని యూని యన్ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు భోగే ఉపేందర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశంలో డివిజన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్య క్షుడిగా భీమానాథని సుదర్శన్, అధ్యక్షుడిగా ఈర్ల రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బబ్బెర కుమార్, ఉపాధ్యక్షులుగా అంకుష్, పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శిగా నీరటి శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ఏ తిరుపతి, భేతి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బబ్బెర నర్సింగ్, బబ్బెర రవి, కోశాధికారిగా గుర్రపు రాజేషం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల దాస్, రీజియన్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు రవీందర్ రెడ్డిని కలిసిన మేరు సంఘం సభ్యులు



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**

కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డిని ఆదివారం రోజున. మేరు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు. మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.కలిసిన వారిలో. అధ్యక్షులు వేటూరి హనుమాన్లు. ఉపాధ్యక్షులు. పెండ్యాల భాస్కర్ .రాపర్తి వారి యాదవ్. ప్రధాన కార్యదర్శి రాచర్ల వారి వెంకటి. కార్యవర్గ సభ్యులు. కొట్టూరి సురేష్. అంబికా సురేష్. సంఘ వెంకట్. వీరేందర్. కోనాపూర్ వెంకటి. మాజీ అధ్యక్షులు పెండ్యాల శంకర్. మాజీ ఉపాధ్యక్షులు శీలం కోటి మహేష్, తదితరులు ఉన్నారు.

## మానిక్ బండార్ విడిసి ఎన్నిక



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

మాక్లూర్ మండల మానిక్ బండార్ కమిటి గ్రామ అభివృద్ధి కమిటీని ఆదివారం గ్రామస్తులు ఎన్నుకున్నారు.వి డి సి అధ్యక్షులుగా సంపత్ వినోద్, కార్యదర్శిగా నర్సామొల్ల లక్ష్మన్, గౌరవ అధ్యక్షులుగా ఎం రాయి సింగ్, ఉపాధ్యక్షులుగా అర్జున్ సింగ్, కృష్ణమోహన్, సంయుక్త కార్యదర్శిగా రాస అరుణ్, క్యాషియర్ గ దమ్మాయి అనీల్, ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పాడతామని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేసిన కొండా గోపి

**టైమ్స్ అఫ్ వార్త - చింతకాని**



చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి బోనకల్ టు ఖమ్మం రోడ్డు సమస్యపై మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మల్టీ పర్సన్స్ విధానాన్ని రద్దు చేయాలని, వారిని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షులు కొండా గోపి వినతి పత్రాన్ని అందజేశారు.

## ఎమ్మెల్సీ ని కలిసిన మోర్తాడ్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్

**టైమ్స్ ఆఫ్ వార్త మెండోరా.**



ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ను మోర్తాడ్ పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కమటం సందీప్ కుమార్ ఆదివారం గాంధీభవన్లో కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది....

## మాల్దీవుల పార్లమెంట్లో రభస

**మాలె :** మాల్దీవుల పార్లమెంట్లో ఆదివారం రభస దృశ్యాలు కానవచ్చాయి. పార్లమెంట్ సభ్యులు పరస్పరం పిడిగుద్దులు గుద్దుకున్నారు. అధ్యక్షుడు మహమద్ ముయిజ్జు క్యాబినెట్ మంత్రులకు పార్లమెంటరీ ఆమోదముద్ర కోసం ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అధికార కూటమి పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్సి), మాల్దీవుల ప్రగతిశీలక పార్టీ (పిపిఎం) ఎంపిలు, ప్రతిపక్ష మాల్దీవియన్ డెమోక్రాటిక్ పార్టీ (ఎండిపి) ఎంపిల మధ్య సంఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఆన్లైన్లో వైరల్ అయిన వీడియోల ప్రకారం, ఎంపిలు పరస్పరం తన్నుకోవడం, ముష్టిఘాతాలు ఇచ్చుకోవడంతో పార్లమెంట్లో గందరగోళం నెలకొన్నది. స్థానిక ఆన్లైన్ నెట్వర్క్ అధధు పంచుకున్న వీడియోలో కూడా కొందరు సభ్యులు పోడియం మీద నుంచి పరస్పరం కిందకు లాక్కోవడం కనిపించింది. అధధు సమాచారం ప్రకారం, పార్లమెంటేరియన్ల చాంబర్లలోకి ప్రవేశించకుండా ప్రతిపక్ష ఎంపిలను అధికార కూటమి నిషేధించింది. మాల్దీవుల పార్లమెంట్లో మెజారిటీ ఉన్న ఎండిపి అధికార పార్టీ సభ్యులు నలుగురిని ముయిజ్జు మంత్రివర్గంలో చేరడాన్ని ఆమోదించబోమని స్పష్టం చేసింది. నలుగురు సభ్యులకు ఆమోదాన్ని నిలిపివేయడం ప్రజలు సమకూర్చిన సేవలను అడ్డుకోవడమే అవుతుందని అంటూ పిఎన్సి, పిపిఎం ఒక ప్రకటన విడుదల చేశాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-01-2024


# ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు



## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి మంచి ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అంగన్వాడి, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. విద్యా వాలంటీర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, అదనపు సిబ్బంది నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని, పారిశుద్ధ్య చర్యలు నిమిత్తం గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల నుండి సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బియ్యం, సరుకులు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో సమస్యల పరిష్కారానికి అవకాశం ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠశాలల రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ, అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా మెగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో అనేక ఉన్నత స్థాయి పదవులలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వారేనని అన్నారు. జిల్లాలో డ్రాప్ అవుట్, బాల కార్మికులు లేకుండా బాల బాలికలు పాఠశాలలకు వచ్చేందుకు 100 శాతం మద్దతు అందిస్తామని తెలిపారు. ఆదర్శ పాఠశాలలలో అధునాతనమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల విద్య బోధన పరిణామాలను మరింత అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ, సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ప్రథమ ప్రాధాన్యత గురువులకు ఇవ్వడం జరిగిందని, భావితరాల భవిష్యత్తు ఉపాధ్యాయుల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తాత్కాలికంగా పరిష్కార మార్గాలు చూపడంతో పాటు శాశ్వత పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రహరీ గోడ, మూత్రశాలలు, గేట్లు ఇతర సదుపాయాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపకల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని 194 పాఠశాలలలో అన్ని సదుపాయాలను జూన్ మాసంలోగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సంబంధిత చర్యలపై మార్చి నెల నుండి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ, మూత్రశాలలు, స్టాఫ్ రూమ్, రెస్ట్ రూమ్, ఇతరత్రా అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, సమాజంలో ఉన్నతమైన బాధ్యత కలిగిన పాత్ర ఉపాధ్యాయులు పోషించాలని, శాస్త్రీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, 317 జిఓ ను దశల వారీగా అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో వసతులు, సిబ్బంది కొరతను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించే విధంగా అవసరమైన సామాగ్రి, సదుపాయాలను సమకూర్చాలని అన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేకమంది విద్యార్థులు క్రీడారంగంలో రాణించి ఆదర్శంగా నిలుస్తున్నారని, వీరిని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో బాల కార్మికులు లేకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట, దండేపల్లి మండల విద్యాధికారి నరేందర్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం నాయకులు హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, నగునూరి అర్చన, రాజేష్, కందుల తిరుపతి, పిఈటి సంఘ నాయకులు గోపాల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి స్వప్న, తపస్ సంగం ప్రతినిధి శ్రీనివాస్, గంగాధర్, సెక్టోరల్ అధికారి చౌదరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3న బాన్సువాడలో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఫిబ్రవరి 3న కామారెడ్డి జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి బాలరాజులు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ,లో టెన్త్ చదివే విద్యార్థులు అర్హులని తెలుగు, ఇంగ్లీష్ ,మీడియంల నుంచి ముగ్గురు చొప్పున పరీక్ష కేంద్రానికితీసుకురావాలన్నారు. ఎంపికైన ముగ్గురికి రాష్ట్ర స్థాయిలో పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మల్లు భట్టి విక్రమార్క కు హెచ్ వన్ యూనియన్

## ఐ ఎన్ టి సి అనుబంధ యూనియన్ తో మెమోరండం.



టైమ్స్ అఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలో నిన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కు హెచ్ వన్ యూనియన్ ఐ ఎన్ టి సి అనుబంధ యూనియన్ తో మెమోరండం ఇవ్వనైనది. ఖమ్మం జిల్లా ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న 104 మరియు క్షయ విభాగంలో లో పనిచేస్తున్న మరియు రెండవ ఏఎన్ఎంస్కు సమాన పని సమాన వేతనం అదేవిధంగా క్రమబద్ధీకరణ చేయాలని కోరినారు .అదేవిధంగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త ఆడ గత 28 సంవత్సరాలనుండి ఒకే క్యాడర్లో ఉండి ప్రమోషన్ రాక రిటైర్మెంట్ కు దగ్గర ఉన్నారు. కావున దయవుంచి ప్రమోషన్ ఇప్పించగలరని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ హెచ్ వన్ యూనియన్ వేంశెట్టి కృష్ణారావు, జిల్లా ట్రెజరీ సందీప్ రత్నకుమారి, సంధ్య, రజిని ,పద్మ ,అరుణ ,సైదులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

## ఆర్టీసీ ఉద్యోగులకు వేతన రెండు వేతన సవరణలు అమలు చేయాలి,యూనియన్లను అనుమతించాలి

## ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు.




టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీని నూతన ప్రభుత్వం అమలు చేయాలని,ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించి,పెండింగ్ లో ఉన్న రెండు వేతన సవరణలు అమలు చేసి ఆర్టీసీ ఉద్యోగులకు భరోసా కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డిపో కమిటీ ఉపాధ్యక్షులు హెచ్చు బసవయ్య సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. డిపో కార్యదర్శి గుండు మాధవరావు ఖమ్మం డిపోలో నిర్వహించిన రాష్ట్ర పిలుపుల అమలు, డిపోలో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులను తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల్లో ఉత్సాహం, ఆశాజనక పరిస్థితులు ఉన్నాయని, ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీలో కార్మిక సమస్యలను సానుభూతితో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్టీసీలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని,ప్రత్యేకించి రవాణా రంగంలో కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరితో పాటుగా ఆర్టీసీ కార్మికులు కూడా మమేకమై సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు తదితరులు పాలొగొన్నారు.

# మోస్త్రాలో మన్ కీ బాత్ నిర్వహించిన బిజెపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలో గావ్ చలో బస్తీ చలో అభియాన్ లో భాగంగా ఆదివారం అసెంబ్లీ కో కన్వీనర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్ లో ఫిబ్రవరి మూడో తేదీన ప్రతి మండల నాయకులు గ్రామాల్లో ఒకరోజు బస చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ భూపాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమన్ యాదవ్, ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్, నాయకులు సాయిలు,లింగం, సంఘ అనిల్,యోగి శ్రీనివాస్,హను మాన్లు, సుధాకర్, లతీఫ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు,పాల్గొన్నారు.

# బాన్సువాడ బంగారం షాప్ లో నమ్మించి బంగారం కొట్టేసిన దొంగ



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని జండా గల్లిలోని బంగారు దుకాణంలోకి ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి ఆభరణాలు కావాలని షాపు యజమానితో మాటలు కలిపి బంగారం దోచుకు పోయారని సమాచారం.సమాచారం తెలుసుకున్న పోలీసులు విచారణ చేప డుతున్నారు.పోలీసులు దొంగతనాలపై అవగాహనాలు కల్పిస్తున్న వ్యాపారస్తులు మోస పోవడం జరుగుతూనే ఉంది.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# ఆరెకటికే సంఘం వారికి సరియైన చోటు చూపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని బీబీపేట్ మండల కేంద్రంలోని ఆరెకటికె సంఘం వారు వారి తరతరాలుగా వస్తున్న మాంసాన్ని అమ్ముతూ జీవనం గడుపుతున్నామని అన్నారు. అదే తరుణంలో ఇప్పటివరకు మా కుల వృత్తుల్లో ఉంటూ దీనినే జీవనాధారంగా భావిస్తున్నామని వారు తెలిపారు. మాంసం అమ్ముకునేందుకు ప్రభుత్వం మాకు సరియైన స్థలాన్ని ప్రభుత్వం చూపించాలన్నారు. మా వల్ల ఎవరికి ఇబ్బందులు కలుగకుండా మేము చూస్తామన్నారు. మా యందు దయవుంచి మేము మాంసం అమ్ముకోవడానికి తగిన చోటును చూపిస్తే ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా మా వృత్తిని మేము చేసుకోగలుగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిబిపేట మండల కేంద్రంలోని ఆరే కటికె సంఘ సభ్యులు కోరారు.

# హెల్త్ వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం



టైమ్స్ అఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు చిన్న మండవ గ్రామం లో 20 లక్షలతో నిర్మించబడిన హెల్త్ వెల్నెస్ సెంటర్ను ప్రారంభోత్సవం చేసినారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతి,మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ అనిల్, హెల్త్ సూపర్వైజర్ వేమిశెట్టి కృష్ణారావు ,పండరీబాయి, ఏఎన్ఎం లలిత, ఆశ, అరుణ, రాణి ,భూషమ్మ, రేణుక కుమారి పాల్గొన్నారు.

# రాజ్యాంగ రచయిత పేద ప్రజల రక్షకవచం బాబా సాహెబ్ అంబేద్కర్

## కాలాన్ని రాసే కలానికి కంట్లో రక్తపు

## ఆనంద భాష్పాలు ఒంటినిండా సంకెళ్లు....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ముందు చూపుతోనే కలం పట్టి చరిత్రను ఊహించి జరగరానితప్పులు జరగకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కలగాలని రాజ్యాంగాన్ని రచించారు మహానుభావులు బాబాసాహెబ్ అంబేద్కర్.రాజ్యాంగపు నాలుగవ స్తంభంగా పత్రికా , మీడియా రంగాన్ని పెట్టారు.రాజ్యాంగపు నాలుగవ స్తంభం అయినటువంటి మీడియాకు నడిపే సంస్థలు దాని ఇంట్లో పని చేసే విలేకరులకు నెలసరి జీతం ఇవ్వకపోవడమే కాకుండా సంవత్సరానికి యాడ్ రూపంలో లక్షల రూపాయలు టార్గెట్గా పెట్టారు.సమాజ సేవ చేయాలని పత్రికా రంగంలో వచ్చిన విలేఖరికి జీతాలు సరిపడక సంస్థలు పెట్టే వేధింపులకు బాడ సార్ల దగ్గర ఈ యాడ్లు అడగక తప్పనిసరి పరిస్థితి.కాలాన్ని రాసే కలానికి కంట్లో రక్తపు ఆనంద భాష్పాలు ఒంటినిండా సంకెళ్లు కోట్ల కుంభకోణాలు మాయమయ్యే రూపాయి దొంగలించిన వాడికి ఉరి శిక్ష పడే పకడ్బందీ ప్రభుత్వ వ్యవస్థ రావాలని అందరం కోరుకుందాం.

# డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని విజయం సాగర్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ లో పిచ్చి మొక్కలు, రాళ్ల పేరుకుపోయాయని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలువ పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పూ ప్పల శంకర్, తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-01-24)FFF_times of varha main (13-2).qxd 1/29/2024 6:30 AM Page 4

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-01-2024


# సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది

### వైభవంగా అక్షరాల తోవ 6వ వార్షికోత్సవ

### వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

### కథలు, కవితల విజేతలకు పురస్కారాలు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సమాజాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ "అక్షరాల తోవ" 6వ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు అన్నారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 'అక్షరాల తోవ సాహిత్య సంస్థ' 6వ వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు,కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాస రావు,పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవి ష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాస రావు మాట్లా డుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. ఆరేళ్లుగా సాహిత్యంలో విశేషకృషి గావిస్తున్న అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌ను అభినందించారు. మరో అతిథి యలమద్ది వెంకటేశ్వర్లు(వైవి) మాట్లాడుతూ. తనకు సాహిత్యంలో ప్రవేశం లేదని, అభిరుచి ఉందని, సాహిత్యాన్ని ప్రోత్సహించే వారంటే ఇష్టమని,అందుకు తాను ఇతోధికంగా సాయం చేస్తుంటానని అన్నారు. అనంతరం 'కథా' విజేతలు బి.కళాగోపాల్(నిజామాబాద్), బివి శివప్రసాద్ (విజయవాడ),పొత్తూరి సీతా రామ రాజు(కాకినాడ) అక్షరాలతోవ పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందచేశారు. కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం)కు ప్రోత్సాహక బహుమతిని అందచేశారు. 'కవితా' విజేతలను సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా మొగిలి గుణకర హాస్యవల్లరి, పాగి వెంకన్న, మూసా పాడిన పాటలు సభికులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

### - ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో

### తుంబూరు దయాకర్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్య%శీ% ఇస్తుందని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ ఎస్ ఎస్) విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గా హారిక నాయుడు ఎంపికైన సందర్భంగా ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు అండగా నిలిచేందుకు, వారి హక్కుల పరిరక్షణకు ఇది దోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ, వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మాల సంఘం అద్వర్యములో సర్పంచ్ కు సన్మానం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ.



టైమ్స్ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి సర్పంచ్ చింత మల్లారెడ్డి 5 సంత్సరాల పదవికాలం, ఈ నెలతో ముగియనుండగా ఆదివారం మాలసంఘం నాయకులు, ఆయనను ఘనంగా సన్మానించారు. అలాగే ముఖ్య అథితిగా విచ్చేసినటువంటి ఎంపీపీ మాస్త కారభాకర్ కూడ సన్మానించారు. అలాగే మాల సంఘ నిర్మాణానికి ఆర్థికంగా సహాయం చేసిన, చింత పురుషోత్తం ను వార్డ్ మెంబర్ భూపతి చిన్నమ్మాను,కొ ఆప్షన్ మెంబర్ తలారీ పుణ్యారాజు ను, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మాలసంఘం అధ్యక్షులు భూపతిరవి, కార్యదర్శి దేవతి లింగన్న, కోశాధికారి కూనసాగర్, ఉపాధ్యక్షులు భూపతి రాజేశ్వర్ సభ్యులు దయ్యాలా కరెన్న, భూపతి ఎర్రన్న, కూన చిన్న గంగారాం, కూన రెడ్డి,మరియు మాలసంఘం సభ్యులు, యూత్ సభ్యులు,యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




### ౧-అధ్యక్ష,కార్యదర్శులుగా పగిళ్లపల్లి నరసింహారావు,

### గుగ్గిళ్ళ రోశయ్య ఎన్నిక.

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులుగా సిరిపురపు సీతారామయ్య, గుర్రం రామారావు కోశాధికారిగా డి. సరిత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని,రాష్ట్ర వ్యాప్త పిలుపులను ఖమ్మం డిపోలో జయప్రదం చేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ప్రచార కార్యదర్శి తోకల బాబు లు ప్రసంగిస్తూ ఖమ్మం డిపోలో యూనియన్ పునర్వైభవం కోసం నూతన కమిటీ పని చేయాలని నూతన కమిటీకి రీజియన్ కమిటీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహించి రిలీవ్ అయిన సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు లతో పాటు ఈ నెలలో రిటైర్ కాబోతున్న డ్రైవర్ సిహెచ్.కృష్ణమూర్తి ని శాలువాలతో జనరల్ బాడీ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, రీజియన్ కోశాధికారి ఎస్.కె పర్వీనా, నాయకులు రంగా రామారావు, జీ.కృష్ణ, బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి, ఏ. కిరణ్, ఎండీ పర్వేజ్, హెచ్చు బసవయ్య, రాజనాల నాగమల్లేశ్వరరావు, ఆర్.ఇ.వి.కుమార్, బుడిగం శ్రీను, గడ్డం అయోధ్య, ఐ.ముత్తయ్య, సిహెచ్ వీరయ్య, వై.అశోక్, బి శంకర్, మల్లెబోయిన పెద్ద శ్రీను, వి.కే.రావు,జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బహుమతిని గెలుచుకున్న తిమ్మినేనిపాలెం విద్యార్థి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చెకుముకి మండలం లెవెల్ తెలుగు మీడియం విభాగం లో బహుమతిని గెలుచుకున్న తిమ్మినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి.విద్యార్థిని అభినందించిన అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు.

## హమాలీ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

### హమాలీలకు భరోసా భద్రత కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

హమాలీల పనికి భరోసా భద్రత కల్పించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశానికి బోధన్ అధ్యక్షుడు కనిగంటి శ్రీనివాస్ రావ్, ఉపాధ్యక్షుడు హనుమంతప్పా లతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాజ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాజ్యం మాట్లాడారు. హమాలీలు పనికి భరోసా భద్రత అనే నినాదంతో హమాలీ కార్మికులు కలిసికట్టుగా ముందుకుసాగాలని సూచించారు.హమాలీలకు భరోసా భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. హమాలీ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నెరవేర్చాలన్నారు. అధికారం లోకి వచ్చి 45 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 90రోజుల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కలిసి హమాలిల సమస్యలపై వినతిపత్రం అందించి, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జిల్లాల కలెక్టర్ లకు మెమోరాండం ద్వారా అడగాలని సూచించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవిదంగా కార్మికులను సంఘటితం చేయాలనే ఉద్దేశంతో జిల్లాలవారిగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్మికులు సమిష్టిగా కలిసి మెలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషిచేద్దామన్నారు.తెలంగాణ ఉద్యమంలో హమాలీ కూలీలు కూడా పోరాటం చేశారని గుర్తుచేశారు. సమాన పనికి సమాన వేతనం, గుర్తింపు కార్డులు వచ్చేవరకు పోరాడదామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ లో 600 మంది సభ్యత్వం తీసుకున్నారు.

## బాధ్యతల నుంచి రిలీవ్ అయిన సన్మానం




టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం డిపో ఎస్డబ్ల్యూయఫ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గా బాధ్యతల నుంచి రిలీవ్ అయిన సిరిపురపు సీతారామయ్య గుండు మాధవరావులను ఆదివారం మంచికంటి భవన్‌లో సన్మానించారు.

## అబివృద్ది పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





మండలంలోని మర్కల్ గ్రామంలో ఆదివారం పలు అబివృద్ధి పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రారంబించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి అభివృద్ధి లక్ష్యంగా తన కార్యచరణ ఉంటుందని అన్నారు. త్వరలో నాలుగు కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభమవుతయని, ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తక్కువ సమయంలో పరిష్కారం చూపడం జరుగుతుంది అని అన్నారు.పేదల అబివృద్ది కి కృషి చెస్తనని అన్నారు. ప్రజలకు ఆహారం, మంచి నీరు ,ఇల్లు ముఖ్యమైనవని అన్నారు. పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు ముఖ్యమన్నారు.ప్రతిధి సాఫ్ట్ వేరులో నమోదు చేస్తున్న ట్లు తెలిపారు.176 మందికి సి.యం.ఆర్. యఫ్ చెక్కు లు, 47 మందికి కల్యాణ లక్ష్మీ చెక్కు లు అందజేశారు.49 మంది కి కల్యాణ చెక్కు లు ఆందించవలసి ఉందన్నారు. 8-5 లక్షలతో తండాలలో రోడ్లు నిర్మిస్తమన్నారు. ప్రభుత్వం 6 గ్యారెంటీ లలో 2 అమలుచేసిందని అన్నారు. ఫిబ్రవరిలో మరో 2 పథకాలు అమలు చేస్తామని అన్నారు. సదాశివనగర్ మండలంలొ ముగ్గురు సర్పంచ్ లు అవినీతి కి పాల్పడ్డారని తమ దృష్టికి వచ్చయని వారిపై చర్యలు తీసుకుంటమని అన్నారు. టి.ఆర్.యస్ ప్రభుత్వంలో దళిత బంధు ఇప్పిస్తానని కొందరు నాయకులు డబ్బులు తీసుకున్నరని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందిస్తూ తీసుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పోలీసులు ఎవ్వైరైనా పేదల వద్ద డబ్బులు తీసుకుంటే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలు తమ దృష్టికి తేవాలని అన్నారు. అబివృద్ది పనులలో ముఖ్యమైన పనులు ముంధు చేసుకుందమని అన్నారు. తహశీల్దార్ ఆర్.హిమబిందు కల్యాణ లక్ష్మీ పనులను వేగవంతంగా చేసినదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంగారెడ్డి,ఉపసర్పంచ్ రాజిరెడ్డి,కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొంబోతుల లింగగౌడ్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రాములు,కిసాన్ సేల్ సాయి రెడ్డి, అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎం వై ఎఫ్ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరిపల్లి పల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుండి

### కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు ప్రధానం

### అవార్డును ప్రధానం చేసిన చైర్మన్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి

### కొరిపల్లి శ్రీనివాస్ కు పలువురు అభినందనలు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు కొరిపల్లి శ్రీనివాస్ కు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు , మెడల్ ను సంస్థ చైర్మన్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ పాలంగి హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. కొరిపల్లి శ్రీనివాస్ స్వస్థలం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం. మధ్యతరగతి కుటుంబం లో కీర్తిశేషులు కొరిపల్లి వెంకయ్య - వెంకటమ్మ దంపతులకు 13వ సంతానం తన కూతురు వేద సన్నీ హిత ఇటీవలే స్వర్గస్తులైనారు. వీరి పేర్లతో గత పది సంవత్సరాల క్రిత నుండి కె వి వి వి మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఆ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్య వైద్య ఆరోగ్య విషయాలను గుర్తించి అనాథలు వృద్ధులు బీద కుటుంబాను గుర్తించి వారికి చేతనయి నంతవరకు సహాయం అందిస్తూ, మధ్య తరగతి కుటుంబంలో నివసిస్తున్న తల్లి తండ్రి లేని పిల్లలను గుర్తించి హాస్టల్లో చేర్పించి దుస్తులు, పుస్తకాలు ఇప్పిస్తూ, ప్రమాదానికి గురైన కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం అందించే విధంగా సేవలు అందించారు. శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ అవార్డు ద్వారా మరింత బాధ్యత పెరిగి నాకు చేతనైనంత వరకు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తానని నేను చేసిన సేవలను గుర్తించి కీర్తి పురస్కార్ అవార్డు తో పాటు మెడల్ ను తనకు బహూకరించిన యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ బిషప్ రెవ. డాక్టర్ బిషప్ పాలంగి లకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-01-2024


# ఇండియన్ గ్యాస్ సిలిండర్‌లో నీరు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లాలో ఓ గ్యాస్ వినియోగదారునికి వింత అనుభవం ఎదురయింది. వంట చేసేందుకు వినియోగించే గ్యాస్ లో వంట గ్యాస్ ఇంధనంకు బదులు సిలిండర్‌లో నీరు వచ్చింది. వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఆకుల సత్యం అనే వినియోదారుడు ఎప్పటిలాగే గ్యాస్ బుక్ చేశాడు. సంగెంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నుండి గ్యాస్ సిలిండర్ రాగ, వచ్చిన సిలిండర్ను గ్యాస్ పొయ్యికి అనుసంధానించాడు. ఎంత చూసిన గ్యాస్ పొయ్యి వెలగకపోవడంతో అసలు గ్యాస్ సిలిండర్ లో గ్యాస్ ఉందా..? లేదా..? అనే అనుమానంతో గ్యాస్ సిలిండర్ను పరిశీలించాడు. ఇంకేముంది ఆ గ్యాస్ సిలిండర్‌లో గ్యాస్ కాకుండా నీరు ఉండడాన్ని గమనించి ఒక్కసారిగా నిర్ఘాంత పోయాడు. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై సదరు వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. వినియోగదారులను ఇబ్బంది పెట్టే విధంగా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వ్యవహారం ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకొని వినియోగదారులకు నాణ్యమైన ఇంధన సిలిండర్లు సరఫరా చేయాలని సత్యం కోరారు.





## రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగుల సంక్షేమానికి కృషి

### టిఎస్ ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రిటైర్డ్ ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది సంక్షేమానికి టిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం కట్టుబడి ఉందని ఆ సంస్థ ఎండి విసి సజ్జనార్ తెలిపారు. దీనికోసం ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బాగుకోసం రిటైర్డ్ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో నిబద్ధత, క్రమ శిక్షణతో చేసిన సేవలు గొప్పవని ఆయన కొనియాడారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో స్టేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్స్ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన ఐదో వార్షిక సమావేశానికి సజ్జనార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. 75 ఏండ్లు నిండిన 41 మంది విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులను ఆయన ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగుల సలహాలు, సూచనలతో సంస్థలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టామని తెలిపారు. ఆర్‌టిసి రెగ్యులర్ అధికారులు, సిబ్బందితో పాటు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. టిఎస్ఆర్‌టిసి తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. తార్నాక ఆస్పత్రిలో ఒక్క గుండె సంబంధిత సర్జరీలు తప్ప మిగతా అన్ని వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు లైఫ్ టైం ఐడీ కార్డులను సంస్థ మంజూరు చేసిందని, స్పౌస్ తో పాటు రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. ఉమ్మడి ఆర్టీసీలో రిటైరైన ఎంప్లాయిస్‌కు డీలక్స్ బస్సుల వరకు ఇంటర్ స్టేట్‌లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించామని తెలిపారు. పదవీ విరమణ పొందగానే సెటిల్ మెంట్ డ్యూస్ ని ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

## కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో పుస్తక

### శ్రీ తిరుమల శెట్టి సుబ్రహ్మణ్య మూర్తి చే

### గంటల పంచాంగం పుస్తక ఆవిష్కరణలి

తుంగతుర్తి జనవరి 28: టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రం ఏర్ర కిషన్ రచించబడిన తొలి గంటల పంచాంగం స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర గంటల పంచాంగం (2024-2025)ను విజయవాడ వాస్తవ్యులు మా జ్యోతిష గురువుగారు డాక్టర్ శ్రీ తిరుమల శెట్టి సుబ్రహ్మణ్య మూర్తి , శ్రీ సాయి పీఠం అధినేత, ప్రముఖ జెమాలజిస్టు, వాస్తు, హస్తరేఖల నిపుణులు మరియు శ్రీ సాయి ఆస్ట్రలాజికల్ మేగజైన్ ఎడిటర్ చేతుల మీదుగా విజయవాడ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో, మా ఆలయ చైర్ పర్సన్ శ్రీ గుజ్జ సురేష్ కుమార్, ఆలయ అభివృద్ధి ప్రదాతలైన శ్రీ కాగితాల రామాచారి, శ్రీ వేముల రాంబాబు,శ్రీ గోపగాని మధుకర్, శ్రీ నారాయణదాసు నరసయ్య, సమక్షంలో ఆవిష్కరించబడింది.



## బ్రతకడానికి రాజకీయాల్లోకి రావద్దు...

### బ్రతుకులను మార్చడానికి రాజకీయాలకి రండి......బండి రమేష్

### కూకట్ పల్లి నియోజకవర్గం లో ప్రతి బస్తి అభివృద్ధే

### ప్రధాన లక్ష్యం... బండి రమేష్




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం, డివిజన్లు వారీగా ప్రతి డివిజన్ నుండి డివిజన్ కమిటీని పిలిపించుకొని కాలనీలో ఉన్న డ్రైనేజ్ సిస్టం, రోడ్లు, వీధి దీపాలు, జిహెచ్ఎంసి కి సంబంధించిన సమస్యలపై ప్రతి కాలనీ అసోసియేషన్స్ తో మాట్లాడి నా దృష్టికి తీసుకురమని కమిటీకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ గవర్నమెంట్ లో కాలనీవాసులు ఎవరు కూడా ఇబ్బంది పడకుండా వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించే మార్గం చేద్దామని కమిటీకి చెప్పడం జరిగింది. నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రతి చిన్న సమయం కూడా కార్యకర్తలతో, నాయకులతో కలిసి నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగిస్తున్నారు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఈ డివిజన్ల కమిటీ మీటింగ్లో ప్రతి డివిజన్ నుండి కమిటీ సభ్యులు, బ్లాక్ ప్రెసిడెంట్స్, డివిజన్ ప్రెసిడెంట్స్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## డిప్యూటీ సిఎం కు వినతి పత్రం అందజేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తమ దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధిర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా,మండల కమిటీ అధ్యక్షులు అపారావు, దేశబోయిన.కొండలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూన్నామని,తమకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వమే ప్రతి నెల రెగ్యులర్గా, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని,పెండింగ్ వేతనాలు ఇప్పించాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గత సంవత్సరం జులై నెలలో 32 రోజుల పాటు చేసిన సమ్మె కాలపు హామీలను నెరవేర్చాలని,మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి,పాత కేటగిరీల వారీగా,యదావిధిగా అందరినీ కొనసాగించాలని,గ్రామ పంచాయతీ కార్మికుల కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మొదలగు సమస్యలపై వినతి పత్రం త్వరలోనే మీ యొక్క సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, మంద.రాజ్కుమార్, వీరభద్రమ్, కమల,పద్మ,పట్టాభి,శంకర్,నాగేశ్వరరావు,ఉమ,పుష్ప,గోపి,ఫణిరాజు తదితరులు.

## నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఉద్యోగాల నోటిఫికేషన్లను, నిరుద్యోగ భృతినీ అమలు చేయాలి.

### డివై యఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్.




టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ,ఉద్యోగాల నోటిఫికేషన్లను నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ డివై యఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ తెలిపారు.స్థానిక యన్.యస్.పి క్యాంప్ సుందరయ్య భవన్ లో డివైయఫ్ జిల్లా ఆఫిస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం సియం రేవంత్ రెడ్డి టి.యస్.పి.యస్.సి బోర్డును ప్రక్షాళన చేయడాని డి.వై.యఫ్.ఐ హర్షం వ్యక్తం చేస్తుందని, గత బి.ఆర్.యస్ పాలనలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం జరగకుండా చూడాలని ఆయన సూచించారు.గత బి. ఆర్.యస్ పాలనలో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, గత బోర్డు అవినీతి, అక్రమాలకు పాల్పడిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పడిన కొత్త బోర్డు గతంలో జరిగిన అవకవతవకలు, అవినీతి అక్రమాలను నివారించి అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో తక్షణమే మెగా డి.యస్.సి వేయలని సుమారు 20వేల ఉపాధ్యాయ పోస్టులు, అలాగే యూనివర్సిటీలలో అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను,గురుకులాల్లో అధ్యాపక పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ఏడాదిలోపు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీలను నెరవేర్చాలనీ,ఉద్యోగాల నోటిఫికేషన్లను, నిరుద్యోగ భృతినీ అమలు చేయాలని.,టి.యస్.పి.యస్.సి బోర్డులో ఇతర ఖాళీగా ఉన్న పోస్టులను అన్నిటినీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్, యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ రోష్ని ఖాన్,జిల్లా ఆఫిస్ బెరర్స్ చింతల. రమేష్,శీలం.వీరబాబు,సత్తెనపల్లి.నరేష్, భూక్యా.ఉపేందర్ నాయక్ , కూరపాటి.శ్రీనివాసరావు, దిండు.మంగపతి,బొడ్డు. మధు, రాంసెట్టి.సురేష్, చిత్తారు.మురళి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీఓ చెన్నూరు యూనిట్ అధ్యక్షుడిగా రాజన్న

### లక్షెటిపేట్ యూనిట్ అధ్యక్షుడిగా అతీష్ ఏకగ్రీవం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిఎన్జిఓ) యూనియన్ చెన్నూరు నూతన అధ్యక్షునిగా ఎం రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు ఆదివారం ఎన్నికల అధికారి పొన్న మల్లయ్య పర్యవేక్షణలో చెన్నూరు నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎం రాజన్న, ఉపాధ్యక్షుడిగా ఎస్ స్వామి దాస్, ప్రధాన కార్యదర్శిగా కుమురం అభిషేక్, సంయుక్త కార్యదర్శిగా పి రజిత, కార్యనిర్వహక కార్యదర్శిగా ఎండి నవీద్ అహ్మద్, కోశాధికారిగా ఏ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా పి సుధాకర్, ఈసి సభ్యులుగా సయ్యద్ సభీర్, ఎం విజయ, మానస లు ఎన్నికయ్యారు అదేవిధంగా లక్షెటిపేట్ యూనిట్ కు ఒకే సెట్టు నామినేషన్ రావడంతో ఎన్నికల అధికారి ఎం అతీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ, ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పొన్న మల్లయ్య మాట్లాడుతూ, ఎన్నికైన సభ్యుల పదవీకాలం మూడేళ్లపాటు ఉంటుందని తెలిపారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు గడియరం శ్రీహరి హాజరై, నూతన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఏకగ్రీవం కావడం సంతోషకరమని తెలిపారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా టీఎన్జీఓ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి భూముల రాంమోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు, జిల్లా సభ్యులు పి మల్లయ్య, ప్రభు, శ్రావణ్ కుమార్, అంజయ్య, రవికిరణ్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంబించిన

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్



టైమ్స్ అఫ్ వార్త -ఖమ్మం

ఖమ్మం ట్రంక్ రోడ్ శివాలయం షాపింగ్ కాంప్లెక్స్ లో ముకుంద చారి ట్రబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాల్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం పలువురు అతిథులు ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ , దుప్పట్లు మరియు రగ్గులు పంపిణీ అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించడం ఉచితంగా మందులు పంపిణీ వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని అన్నారు. మందు మందు ఈ ట్రస్ట్ ద్వారా మరికొన్ని సేవలు నిర్వహిస్తామని ఎంతో మందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరుచూరి సేవ సమితి నిర్వాకులు పున్నయ్య చౌదరి , కె వి సత్యనారాయణ , త్రీ టౌన్ సిపిఎం నాయకులు యర్ర శ్రీకాంత్ , సుబ్బారావు , చెరుకూరి భాస్కరరావు , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సేవా సమితి ప్రతినిధి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలో ప్రయివేటు ఆసుపత్రిలో రక్త హీనతతో చికిత్స పొందుతున్న దేమే గ్రామానికి చెందిన అఖిలేష్ గౌడ్ రోగికి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వహకులను సంప్రదించడంతో సేవా సమితి నిర్వాహకుడు మ్యాన రంజిత్ కుమార్ సహకారంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవ సమితి నిర్వహకులు, రక్తదాత మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ఎప్పుడు ముందుండాలని చెప్పారు. ఈ సందర్భంగా రక్తదాతకు జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి మ్యాన రాజు, అచ్యుత్ రెడ్డి, కె బి ఎస్ బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 29-01-2024


## బండి గరం... మార్చి మొదటి వారంలో

# రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావాలి

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**దుమ్ముతో ఇబ్బందిపడుతున్న వాహన చోదకులు "ఆ"యా గ్రామస్తులు..**

**తంగళ్ళపల్లి లో రోడ్డు విస్తరణ పనులలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ..**

**తంగళ్ళపల్లిలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆకస్మాత్తుగా రోడ్డు నిర్మాణ పనుల తనిఖీ..**

**రోడ్డు నిర్మాణ గుత్తేదారులపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్...**






టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం నుండి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర ప్రభుత్వ సిఆర్ఎఫ్,నిధుల నుండి 18.కోట్ల నిధులతో జరుగుతున్న విస్తరణ రోడ్డు పనులను ఆదివారం రోజున తంగళ్లపల్లి ప్రాంతంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పనులను పరిశీలించారు. గ్రామస్థాయి మండల స్థాయి కార్యకర్తలతో రోడ్డు పనులు జరుగుతున్న పనుల తీరు.. ఎంపీకి ముందుగా పూర్తిగా వివరించారు. వివరించే విధానంలో ఓ..యువకుడు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం సిఆర్ఎఫ్, నిధుల నుండి 18 కోట్ల రూపాయలు మంజూరు చేయడం, మాకు సంతోషంగా ఉందని ఎంపీకి కృతజ్ఞతలు తెలిపాడు.అదే విధంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని.విస్తరణ పనులు ప్రారంభించి మూడు మాసాలకు పైగానే గడుస్తున్న నిర్మాణానికే పరిమితమయ్యాయిని, కాంట్రాక్టర్ రోడ్డుపై కాంక్రిట్ డస్ట్ లాంటివి పాడుతున్నారని తెలిపారు.దీంతో రోడ్డుపై వాహనాలు రాకపోకలు సాగించడంతో దుమ్ము, ధూళితో గ్రామస్తులు, ప్రయాణచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దుమ్ము రాకుండా రోడ్డుపై ట్యాంకర్లతో నీటిని పట్టించాలని కాంట్రాక్టర్‌కు,గ్రామస్తులు కోరినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని, ఆ యువకుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి తెలపడంతో కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు కోరిన విధంగా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ మార్చి నెలాఖరు వరకు పనుల పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

### దుమ్ముతో ఇబ్బందిగా ఉంది గ్రామస్తుల వాహనాచోదకుల ఆవేదన

వాహనాల రాకపోకలతో దుమ్ము ఎక్కువగా వస్తుంది. దుమ్ము రావడంతో చిన్న పిల్లలకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. రోడ్డుకు నీళ్లు పట్టించాలని చెప్పిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రయాణికులు మాత్రం ప్రమాదంలో పడుతున్నారు.మీము చనిపోయినాక మీ రోడ్లెందుకు.త్వరగా పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరడంతో ఎంపీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు...

### స్థానిక నూతన గ్రామ పంచాయతీని పరిశీలించిన ఎంపీ బండి సంజయ్...

పనులు పూర్తయిన ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే మంత్రి, సమయం ఇవ్వాలని కోరారు.. సర్పంచులు అనేక కష్టాలతో ఇబ్బందులతో గ్రామ గ్రామాన పంచాయతీ కార్యాలయలను నిర్మించారని వారు అన్నారు. కరీంనగర్ నుండి మరొక విధమైన సమాచారం ప్రజల్లోకి వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా పూర్తయిన పనులకు స్థానిక ఎమ్మెల్యే మంత్రి కచ్చితంగా ప్రారంభోత్సవం చేయాలని ఆకాంక్షించారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ పాలకవర్గమే ప్రారంభోత్సవం చేస్తుందని వెల్లడించారు.

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు వాయిదా...

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో నూతన భవనం నిర్మాణ కార్యక్రమం అన్ని రంగులతో పూర్తయిందని తెలుపుతూ స్థానిక ఎమ్మెల్యే మంత్రికి సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు జనవరి 25వ తేదీ రోజున, హుస్నాబాద్ స్థానిక ఎమ్మెల్యే, మంత్రికి సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, మరియు పాలకవర్గం సభ్యులు బృందం వెళ్లి ఆహ్వానించగా 27వ తేదీన ప్రారంభోత్సవానికి ఇచ్చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.అది ఏది ఏమో తెలియదు కానీ.! స్థానిక నియోజకవర్గం లో ఒక గ్రామ పంచాయతీని ప్రారంభోత్సవం చేయకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు. దీని వెనక రాజకీయ విడ్డూరం ఉందా.! లేదా కావాలని ప్రారంభోత్సవాన్ని చేయనియకపోవడమే? ఇదొక కోసమేరుపుగా మారిందని.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ చేసుకొని ప్రారంభోత్సవానికి విచ్చేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.ఎంపీ బండి సంజయ్ సమక్షంలో పలువురి యువకుల చేరిక. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు, పలువురు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యధిక పార్కులు కలిగిన నియోజకవర్గం ఎల్బీనగర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భారతదేశంలోనే అత్యధిక పార్కులు కలిగిన నియోజకవర్గం ఎల్బీనగర్ అని ఆయా కాలనీవాసుల సౌకర్యార్థం పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.ఆదివారం హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారితో కలసి ఆయన హస్తినాపురం డివిజన్ లో పర్యటించారు.ఈ సందర్భంగా హుడా భారతి నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీ పార్కులో వ్యర్థ పదార్థాలు పడవేయడం జరుగుతుందని, పార్కులో పిచ్చి మొక్కలు పెరిగి పార్కు అంద హీనంగా మారిపోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే పార్కు చుట్టూ ఉన్న ప్రహరీ గోడ సైతం చిన్నదిగా మారిందని, సాయంత్రం సమయంలో కొందరు ఆకతాయిలు ఇక్కడకు వచ్చి కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయంపై దేవి రెడ్డి సుధీర్ రెడ్డి స్పందిస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఉన్న పార్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తున్నానని రాబోయే రోజుల్లో పార్కులో పచ్చదనం ఉట్టిపడేలా చర్యలు తీసుకుంటానని, దీంతోపాటు వాకర్స్ కోసం అద్భుతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయిస్తానని,పార్కు యొక్క ప్రహరీ గోడ ఎత్తును సైతం పెంచేందుకు కృషి చేస్తానని, పరిసర ప్రాంతాల్లో పెద్ద పార్కులు లేనందున ఈ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దానన్నారు. అలాగే ఆకతాయిలా ఆగడాలను అరికట్టేందుకు సాయంత్రం వేళల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. దీంతో కాలనీ మహిళలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, రఘుమారెడ్డి, శివారెడ్డి,నాగిరెడ్డి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఓబీసీ న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ప్రశ్నిస్తోందని కవిత ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాల్లో ఓబీసీల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ప్రశ్నించారు. దామోదర్ సింగ్ యాదవ్ ప్రారంభించిన పీడిత్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా విస్తరిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, కేసీఆర్ స్ఫూర్తితో ఓబీసీ హక్కుల సాధన ఉద్యమం ముందుకుసాగాలని కవిత పిలుపునిచ్చారు. కేసీఆర్ స్ఫూర్తితోనే ఉద్యమాన్ని మొదలు పెట్టినట్లు ఓబీసీ ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ యాదవ్ తెలిపారు.

## తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ (ట్రేంగ) రాష్ట్ర అధ్యక్షునిగా కొండమల్ల రవి

**సంయుక్త కార్యదర్శిగా మరిపట్ల మల్లయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొండమల్ల రవి తెలంగాణ రెవెన్యూఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ (ట్రేంగ) రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఆదివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ లో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ సమావేశం అన్ని జిల్లాల బాధ్యులు రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని ఐనవోలు మండలం గిర్థావర్ గా విధులు నిర్వర్తిస్తున్న మరుపట్ల మల్లయ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, అలాగే గౌరవాధ్యక్షులుగా ఎం.శేఖర్(నాగర్ కర్నూలు), ఉపాధ్యక్షులుగా కాసార్ల శ్రీనివాసరావు (జనగాం), ప్రధాన కార్యదర్శి పట్టాల విజయ్ బాబు (రంగారెడ్డి), కోశాధికారిగా మహ్మద్ షఫీ (రంగారెడ్డి), ప్రచార కార్యదర్శి మహ్మద్ గౌస్ (రంగారెడ్డి), 1.సంయుక్త కార్యదర్శులుగా మరుపట్ల మల్లయ్య(హన్మకొండ), 2.మార్తా కృష్ణస్వామి (వరంగల్), కార్యవర్గ సభ్యులుగా ఎద్దు రామకృష్ణ (జనగాం)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గల రెవెన్యూ నాన్-గెజిటెడ్ ఉద్యోగులు సీనియర్ సహాయకులు, గర్దావర్లు, జూనియర్ సహాయకులు, రికార్డ్ అసిస్టెంట్ల టైపిస్ట్ లు, స్టేనో కం, టైపిస్ట్ లు ప్రభుత్వ డ్రైవర్లు, చైన్మెన్ లు ఆఫీస్ సబార్డినెట్స్, వాచ్మెన్స్ కు నిత్యం అందుబాటులో ఉంటూ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, తగిన న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయుటకు సహకరించిన అన్ని విభాగాల ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి ఆయనే.. కూటమే కొత్తది

(మొదటి పేజీ తరువాయి)..

ఏమవుతుందనేది ఇప్పటికే మీకు తెలిసివచ్చేదన్నారు. దీనిని పసికట్టే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. తాను పదవికి రాజీనామా చేశానని, దీనితో సాంకేతికంగా అధికారికంగా ఇప్పటివరకూ ఉన్న ప్రభుత్వం దశ ముగిసింది. దీని ముగింపు జరగాలని తానే అనుకున్నానని అన్నారు.

# పోయింది అధికారమే.. పోరాట పటిమ పోలేదు

(మొదటి పేజీ తరువాయి)..



మరి కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించండని అన్నారు. కెసిఆర్ అధికారంలో కంటే ప్రతిపక్ష నేతగా ప్రజల గొంతుకగా అద్భుతంగా పనిచేస్తారన్నారు. దేశంలో ప్రజల పక్షాన కెసిఆర్‌లా గొంతు విప్పే మరో నాయకుడే లేదన్నారు. ప్రతిపక్షంలోనే కెసిఆర్ డేంజరస్ నాయకుడన్నారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలు కావని అవి చార్ సౌ బీస్ (420) హామీలని ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, తప్పు జరిగితే విచారణ జరిపించాలని తామే అసెంబ్లీలో డిమాండ్ చేసిన విషయం మర్చిపోయారా అన్నారు. బిఆర్ఎస్‌కు అధికారం పోయిందే తప్ప పోరాట పటిమ పోలేదన్నారు. ప్రస్తుత ఓటమి స్పీడ్ బ్రేకరేనని, త్వరలోనే అధికారంలోకి వస్తామన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు ప్రజలను విమర్శిస్తున్నారని, అది సరికాదని ప్రజలు బిఆర్ఎస్‌కు పదేళ్లు అధికారం ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్‌కు ఇచ్చారని ప్రజల తీర్పును గౌరవించాలన్నారు. అధికారం పోతే కొందరు బెంబేలెత్తి పార్టీలు మారుతారని అంతమాత్రాన మనం భయపడవద్దని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనతో ఉన్నవారే అసలైన కార్యకర్తలు, నాయకులని అన్నారు. ఎన్నికల్లో ఓటమికి కారణాలు విశ్లేశించుకుని లోపాలు సరిదిద్దుకోవాలన్నారు. ప్రస్తుతం వచ్చే ఏడాదంతా ఎన్నికలే ఉంటాయని అందువల్ల బిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ నేతలనే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చిందని, కాంగ్రెస్ పాలన ప్రారంభం కాగానే కరెంట్ కష్టాలు మొదలయ్యాయన్నారు. డిక్లరేషన్ పేరిట మోసం చేశారన్నారు. సిరిసిల్ల ప్రాంత ప్రజలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని, సిరిసిల్లకు ప్రభుత్వం వస్త్ర ఆర్డర్లు ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని దిగ్భందిస్తామన్నారు. రేవంత్‌రెడ్డికి మంత్రిగా, సిఎంగా పనిచేసిన అనుభవం లేదని, సెక్రటేరియట్‌లో లంకెబిందెలు న్నాయనుకున్నానని, కానీ ఖాళీ బిందెలు ఉన్నాయని అనడం ఏమిటన్నారు. లంకె బిందెల కోసం తవ్వుడు మానుకొని ప్రజల కోసం పనిచేయాలని, ఓట్లు వేయలేదని ప్రజలపై పగ పడితే మంచిది కాదన్నారు. వచ్చే ఐదేళ్ల కాలం పార్టీ పటిష్టత కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బోయినపెల్లి వినోద్‌కుమార్, నాఫ్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్‌పి సిపి న్యాలకొండ అరుణ, మున్సిపల్ సిపి జిందం కళచక్రపాణి, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి, దరువు ఎల్లన్న, మంచె శ్రీనివాస్, బొల్లి రామ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఉద్రిక్తత

**కౌన్సిలర్ల మధ్య తలెత్తిన ఘర్షణ**

**45వ వార్డు కౌన్సిలర్ ఇంటి ముందు ధర్నాకు దిగిన అసమ్మతి కౌన్సిలర్లు**

**ఇంటిపై చెప్పులు, కోడి గుడ్ల తో దాడి,**

**పరస్పరం బాహాబహి కి దిగిన ఇరువర్గాల కౌన్సిలర్లు**

**పోలీసుల ముందే ముష్టి యుద్ధానికి పాల్పడ్డ కౌన్సిలర్ లు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అవిశ్వాసానికి మద్దతుగా ఉన్న కౌన్సిలర్లు వ్యతిరేకించిన కౌన్సిలర్స్ మధ్యన జరిగిన పరస్పర దాడులు, తోపులాటలు తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారితీశాయి. దాదాపుగా రెండు గంటలకు పైగా ఇరు వర్గాల మధ్య బాహాబహి చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్, బి.ఆర్.యస్ పార్టీలకు చెందిన నాయకులు, కౌన్సిలర్లు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితులు మరింత వేడెక్కాయి.ఈ క్రమంలో పోలీసులకు వారిని కంట్రోల్ చేయడం పెన్ సవాల్ గా మారింది. ఆదివారం మధ్యాహ్నం స్థానిక 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ నివాసం ఎదుట జరిగిన సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ లపై అవిశ్వాసా తీర్మానంపై తిరుగుబాటు కౌన్సిలర్లు 16 మందితో పాటు కాంగ్రెస్, బీజేపీ, బిఎస్పి లకు చెందిన 16 మందితో కలిపి 32 మంది సంతకం పెట్టి కలెక్టర్ కు నోటీస్ ఇవ్వడం తెల్సిందే.కాగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవిశ్వాస తీర్మానానికి దిలిప్ రెడ్డి శిబిరంలో ఉన్న 32 మందిలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ చివరి క్షణంలో హ్యాండ్ ఇవ్వడం తో అవిశ్వాసం వీగిపోయిన విషయం తెల్సిందే. ఈ ఎపిసోడ్ తర్వాత అసమ్మతి కౌన్సిలర్లు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, పావని కృపాకర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం అసమ్మతి కౌన్సిలర్లు మూకుమ్మడిగా పావని నివాసానికి చేరుకున్నారు. నమ్మించి గొంతు కోసిన పావని కృపాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు గెట్ తోసుకుని ఇంట్లోకి చొరబడి కోడి గుడ్లు,చెప్పులు,మట్టితో దాడి చేశారు.

TIMES OF VARTHA (29-01-24)FFF_times of varha main (13-2).qxd 1/29/2024 6:30 AM Page 7

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-01-2024


## రాముని పాలనే రాజ్యాంగ నిర్మాతలకు ప్రేరణ

(మొదటి పేజీ తరువాయి)..



రాముడు ప్రతి ఒక్కరి మాటల్లో ఉన్నారు. రాముడు ప్రతి ఒక్కరి హృదయంలో ఉన్నారు' అని మోడీ తెలిపారు. ఆ సమయంలో పలువురు రాముని భజనలు ఆలాపించారని, వాటిని శ్రీరామునికి అంకితం చేశారని, 22 రాత్రి సమస్త దేశం 'రామ్ జ్యోతి' వెలిగించి, దీపావళి జరుపుకుందని మోడీ చెప్పారు. 'ఆ సమయంలో దేశం మొత్తం బలం కానవచ్చింది. అది అభివృద్ధి భారతానికి మన ప్రతినకు ఆధారం అవుతోంది' అని ప్రధాని చెప్పారు. సంఘటిత శక్తి దేశాన్ని ప్రగతి ఉన్నత శిఖరాలకు తీసుకువెళుతుందని ఆయన సూచించారు. మోడీ తన ప్రసంగంలో పద్మ పురస్కారాల గురించి కూడా ప్రస్తావించారు. ఇటీవల పురస్కారాలు ప్రకటితమైన అనేక మంది అట్టడుగు స్థాయిలో పాటుపడిన, భారీ మార్పులు తీసుకురావడానికి వెలుగులోకి వచ్చినవారేనని ఆయన పేర్కొన్నారు. 'పద్మ పురస్కారాల విధానం గడచిన దశాబ్దంలో పూర్తిగా పరివర్తన చెందినందుకు నాకు చాలా ఆనందంగా ఉన్నది. ఇప్పుడు అది ప్రజల పద్మ పురస్కారం అయింది' అని ప్రధాని మోడీ చెప్పారు. పద్మ పురస్కారాల విజేతలలో ప్రతి ఒక్కరి కృషి దేశ ప్రజలకు ప్రేరణ అని ఆయన చెప్పారు. వారిలో చాలా మంది శాస్త్రీయ నృత్యం, శాస్త్రీయ సంగీతం, జానపద నృత్యం, రంగస్థలం, భజనలలో దేశానికి ఖ్యాతి తెచ్చినవారేనని ఆయన పేర్కొన్నారు. కాగా, రిపబ్లిక్ పరేడ్‌లో నారీ శక్తి ఉనికిని ప్రధాని శ్లాఘిస్తూ, ఇరవై బృందాలలో పదకొండు పూర్తిగా మహిళలతో కూడుకున్నవేనని ఆయన చెప్పారు. 'పరేడ్‌లో సాగిన శకటాలలో సైతం కళాకారులు అందరూ మహిళలే. దాదాపు 1500 మంది తనయలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని మోడీ తెలియజేశారు. 21వ శతాబ్దపు భారతదేశం మహిళల నేతృత్వంలో అభివృద్ధి మ ంత్రంతో ముందుకు సాగుతోందని మోడీ చెప్పారు. ఈ పర్యాయం 13 మంది మహిళా అథ్లెట్లను అర్జున పురస్కారంతో సత్కరించినట్లు మోడీ తెలిపారు.అవయవ దాతలను ప్రధాని మోడీ కొనియాడుతూ, కొందరు సామాజిక సేవ ద్వారా, కొందరు ఆరీమలో చేరడం ద్వారా మరి కొందరు తదుపరి తరానికి బోధించడం ద్వారా తమ విధులు నిర్వర్తిస్తుంటారని, తమ జీవితం అనంతరమూ సమాజం పట్ల తమ బాధ్యతలు నెరవేర్చేవారు ఇంకొందరు ఉన్నారని మోడీ చెప్పారు.

## గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)..




గ్రామ పంచాయితీలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి కొనసాగించి, గ్రామ స్వరాజ్యాలుగా తయారుచేయాలి. కానీ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రామ పంచాయితీలను జేబు సంస్థలుగా వాడుకుంటున్నది' అని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు పంచాయితీ ఎన్నికలు జరిపినప్పటికీ, ప్రజాతంత్ర యుతంగా నడపడంలో విఫలమయిందని పేర్కొన్నారు. పంచాయితీల సంఖ్యను 12,741కి పెంచినప్పటికీ బడ్జెట్ మాత్రం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.14,369కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వం తన ఆదేశాల ప్రకారం నిధులు విడుదల చేస్తుందన్న నమ్మకంతో సర్పంచ్‌లు సొంత డబ్బుతో గ్రామ పంచాయితీల్లో రహదారులు, స్మశాన వాటికలు, పల్లెవనాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్ల కొనుగోలుతో పాటు కనీసం 5-8 మంది సిబ్బందిని నియమించి ఆ వ్యయం అంతా భరించారని గుర్తు చేశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు చెల్లించలేక 28 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 14, 15 ఫైనాన్స్ కమిషన్‌లు ఇచ్చిన నిధులు కూడా గ్రామ పంచాయితీలకు ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. ఆ నిధులను కూడా వక్రమార్గం పట్టించారని తెలిపారు. వామపక్ష ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు బడ్జెట్‌లో 45శాతం నిధులు కేటాయించి, స్వయం పాలన ద్వారా గ్రామాలను అభివృద్ధి చేశాయని పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామపంచాయితీలకు 29 అంశాలను రాష్ట్రప్రభుత్వం బదిలీ చేయాల్సి వున్నప్పటికీ నేటికీ చేయకపోవడంతో ప్రభుత్వం చేతిలో పంచాయితీలు కీలుబొమ్మలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలచేత ఎన్నుకోబడ్డ పాలకవర్గాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత రీత్యా వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బాకీలను విడుదల చేయాలనీ, ప్రభుత్వ ఆధీనంలో వున్న గ్రామాభివృద్ధి అంశాలను పంచాయితీలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా నేరుగా పంచాయితీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### భువనగిరి మున్సిపల్ ప్రధాన చౌరస్తాలలో

# మ్రోగనున్న ప్రమాద ఘంటికలు?

**కండ్లున్నకబోదులు మున్సిపల్ అధికారులు?**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**మున్సిపల్ ప్రభుత్వ స్థలాలలో వెలుస్తున్న టీ షాపులు, పండ్ల దుకాణాలు, రాజస్థాన్ గప్ చుప్ బండ్లు, టిఫిన్ హెూటళ్లు**

**జగ్‌దేవ్ చౌరస్తాలో వైన్ షాప్ ప్రక్కన రోడ్ పై హెూటల్..**

**వందలాది ద్విచక్ర వాహనాలు దండు**

**రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రాణాలు పోయేది పాదచారులవే?**

**మున్సిపల్ అధికారులవి కావు?**

















టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి మున్సిపాలిటీ ప్రధాన కూడళ్లలో అధికారుల అలసత్వం కారణంగా ప్రమాద ఘుడియలు మ్రోగనున్నాయి. హైదరాబాద్ హనంకొండ (భువనగిరి) ప్రధాన రహదారిలో ప్రమాదకరమైన రహదారి వినాయక చౌరస్తా తోపాటు జగదేపూర్ చౌరస్తాగా పేరుగాంచినవి. వివిధ రాష్ట్రాల నుండి విజయవాడ హైవే వైపు వెళ్లే వందలాది హెవీ కంటైనర్స్, లారీలు భువనగిరి పట్టణ జగదేపూర్ చౌరస్తాగుండా ప్రయాణిస్తుంటాయి. పహడినగర్ ఎత్తయిన గడ్డ నుండి దిగువలో ఉన్న టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన కలిగి ఉన్న చౌరస్తా గుండా చిట్యాల రోడ్డుకు ప్రయాణిస్తుంటాయి. గతంలోలో హెవీ వెహికల్ అదుపుతప్పి ప్రయాణించటంతో ఎన్నోసార్లు అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతేగాక వివిధ రాష్ట్రాల నుండి భువనగిరి పట్టణానికి వారి జీవనోపాధి కోసం వచ్చిన వందలాది మంది కార్మికులు, మేస్త్రీలు మహిళలు పనుల కోసం రోడ్డుకిరువైపులా గంటల తరబడి నిలబడి ఉంటారు. ఇదిలా ఉండగా చౌరస్తాలోని హారున్ ఖాన్ ఆసుపత్రి పక్కనే ఇటీవల ఎక్సైజ్ అధికారులు రెండు వైన్ షాప్ లు ప్రారంభించేందుకు అనుమతించారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది హెవీ వాహనాలు, 40, 50 ఫీట్ల కంటైనర్లు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన కలిగి ఉన్న చౌరస్తాను గతంలో అధికారులు డెత్ కార్నర్ గా ప్రకటించడం తెలిసిందే. ఈ ప్రమాద కూడలి గుండా మలుపు తీసుకుని హైదరాబాద్ వైపు వెళ్లి సూర్యాపేట జాతీయ రహదారి వైపు వెళ్తుంటాయి. మరికొన్ని వాహనాలు హనుమకొండ వైపు వెళుతుంటాయి. తుర్కపల్లి వైపు నుండి భువనగిరి వైపు వచ్చే వందలాది వాహనాలు ఎత్తైన గడ్డ నుండి లోతుకు ప్రయాణించే క్రమంలో జరిగే ప్రమాదాలతో గతంలో ఎందరో కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. చౌరస్తాలో కొత్తగా వెలిసిన వైన్ షాపులు వెనుక సిట్టింగ్ రూములు ఉండటంతో మందు సేవించే మందు ప్రేమికులు, మందు కొనుగోలు చేసే వందలాది ద్విచక్ర వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ ఉండటం విశేషం. అంతేగాక వైన్ షాప్ పక్కనే మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని తినుబండారాల షాప్ వెలిసింది. అయినప్పటికీ కూడా మున్సిపల్ అధికారులకు కనిపించకపోవడం విశేషం. గతంలో ప్రమాద బరితంగా డెత్ కార్నర్ గా పేరు తెచ్చుకున్న ఈ జగదేవ్‌పూర్ చౌరస్తాలో వందలాది కార్మికులు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గాని చౌరస్తాలో గుంపులు గుంపులుగా నిలబడకూడదని ఆదేశాలు జారీ చేసిన విషయం కూడా తెలిసిందే. వీరి కోసం ప్రత్యేక అడ్డాను గతంలో చూపించారు. కానీ కాలక్రమేన ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం జగదేవ్ పూర్ చౌరస్తా ప్రమాదకరమైన చౌరస్తాగా మరోమారు మారింది. నాలుగు కూడళ్ళలో ఉన్న వినాయక చౌరస్తా గుండా వరంగల్ వైపు నుండి వచ్చే బస్సులు భారీ వాహనాలు నల్గొండ రోడ్డులో ప్రయాణిస్తుంటాఈ.అటువైపు నుండి వచ్చే మరికొన్ని వాహనాలు యూ టర్న్ తీసుకొని హైదరాబాద్ వైపు ప్రయాణించాల్సి వస్తుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ వ్యవస్థ లేని కారణంగా భూ అక్రమణదారులు రోడ్డు ప్రక్కన కలిగిఉన్న మునిసిపల్ స్థలాల్లోనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న చర్యలు చేపట్టే మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు కండ్లున్న కబోదులగా వ్యవహరించడంతో పుట్టగొడుగుల్లా రోడ్లపైనే టీ స్టాల్స్, గప్ చుప్ దుకాణాలు, సిమ్ కార్డులను విక్రయించే అంబ్ రిల్లా దుకాణాలు, ఫుడ్ కోర్ట్ లు, టిఫిన్ షాప్ లు రోజురోజుకు వెలుస్తున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. భువనగిరి పట్టణ ప్రధాన రహదారులులలో ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో పాదచారులు ప్రయాణించాల్సిన స్థలల్లో వందలాది వాహనాలు రోడ్ల కు ఇరువైపులా రాంగ్ పార్కింగ్ చేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. అంతేగాక కోర్టు ముందర ఉన్న చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసుల నియంత్రణ తో కోర్టు ప్రాంగణంలో ఎవరైనా తమతమ వాహనాలను పార్కింగ్ చేసే ధైర్యం చేయడం లేదు. కానీ అదే కోర్టు ముందున్న మంజునాథ్ హెూటల్ ముందు, రిలయన్స్ షాపింగ్ మాల్ ముందు సగం రోడ్డును ఆక్రమించి వాహనాలు పార్కింగ్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో వందలాది పార్కింగ్ వాహనాల దుకాణాల ముందు దర్శనం ఇవ్వడంతో పాదచారులు అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. ఇది ఇలా ఉండగా గతంలో భువనగిరి ప్రధాన రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం కన్న ముందు 40 ఫీట్ల రోడ్ మాత్రమే ఉండేది, రెండున్నర సంవత్సరాల క్రితం ప్రభుత్వం భువనగిరి ప్రధాన రహదారిని వంద ఫీట్ల రోడ్డుగా మార్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సుమారు 20 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను కూడా మంజూరు చేసింది. తదనంతరం అధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార గృహ సముదాయాల యజమానులకు ఆదేశాలు ఇవ్వడంతో వారికి వారే ఇరువైపులా 50, 50 ఫీట్ల లోపల గతంలో నిర్మించబడి ఉన్న భవనాలను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఎవరికి వారే గృహ యజమానులు కూల్చి వేసుకున్నారు. పట్టణ సుందరికరణలో భాగంగా వినాయక చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, వాటర్ ఫౌంటెన్, లైటింగ్స్ లతో ప్రధాన కూడలి సెంటర్లో మార్చేందుకు 72 ఫీట్ల రేడియస్ లో మున్సిపల్ అధికారులు హద్దులు నిర్ణయించి వదిలివేయడంతో అక్రమ నిర్మాలకు తావిచ్చిన వారయ్యారు. అంతేగాక ప్రిన్స్ చౌరస్తా ఎదురుగా ఉన్న రైతు బజార్ ముందు సగం రోడ్డు ఆక్రమించి కూరగాయల షాపులు, పండ్ల దుకాణాలు, ప్రైవేటు వాహనాలతో కిటికీటలాడుతుంటుంది. చట్టవిరుద్ధ అక్రమణాలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే ఆస్కారం మెండుగా కనిపిస్తున్నాయి.భువనగిరి మున్సిపాలిటీలో పని చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఏనాడు రోడ్ల కు ఇరువైపులా చోటుచేసుకుంటున్న భూఅక్రమణాలపై చట్టపర చర్యలు చేపట్టడంలో వెనుకంజ వేయడం, అంతేగాక వారు యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీ లలో ఇన్చార్జిగా వ్యవహరించడంతో భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరు,ఎక్కడ అన్న ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతుంది. మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదులు అందిన ఏ ఒక్కరోజు విచారణ జరిపి పర్యవేక్షణ చేసి అధికారులతో చర్యలు చేపట్టే ధైర్యం చేయకపోవడంతో యధా రాజా తథా ప్రజా అన్న చందాన భువనగిరి మున్సిపాలిటీ పరిపాలన కొనసాగుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేగాక 100 ఫీట్ల రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డుకిరువైపులావేసి ఉన్న పాత కరెంటు స్తంభాలను ఎన్నడు తొలగిస్తారో తెలియని పరిస్థితులలో దుకాణాల యజమానులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా భువనగిరి మున్సిపల్ అధికారులు రోడ్ల కిరువైపులా పుట్టగొడుగుల వెలసిన అన్ని రకాల అక్రమ షాపులను తొలగించి పట్టణ పాదచారులకు, ద్విచక్ర వాహన చోదకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా టౌన్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు అక్రమంగా రోడ్డుకిరువైపులా పార్కింగ్ చేస్తున్న వాహనాలను క్రమబద్ధీకరించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా దుకాణదారులు వారి దుకాణాల ముందు అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం పొంచిఉన్నదని వేడుకుంటున్నారు. ప్రమాదబరితంగా మారిన జగదేపూర్ చౌరస్తా లో వెలిసిన వైన్ షాప్ ముందు పార్కింగ్ అవుతున్న వందలాది వాహనాలను క్రమబద్ధీకరించి, రోడ్డు స్థలంలో హెూటల్ ఏర్పాటుచేసిన వారిపై చట్టపర చర్యలను మున్సిపల్ అధికారులు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే మున్సిపల్ అధికారుల అలసత్వం పై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి వివరించనున్నామన్నారు..

## నిబంధనలకు అనుగుణంగానే ఆ భూమిని కొనుగోలు చేశా: మాజీ సిఎస్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
భూమి కొనుగోలు విషయమై మాజీ సిఎస్ సోమేష్‌కుమార్‌ను వివరణ కోరగా నిబంధనలకు అనుగుణంగానే ఆ భూమిని కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో తాను ప్రభుత్వ నిబంధనలను అనుసరించే 2018 సంవత్సరం ప్రారంభంలోనే వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రశాసన్ నగర్‌లో అలాట్ చేసిన నివాస స్థలంలో నిర్మించుకున్న గృహాన్ని విక్రయించి కొత్తపల్లిలో ఆరు సంవత్సరాల క్రితమే ఈ వ్యవసాయ భూమి కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనలను అనుసరించి ఈ భూమి కొనుగోలుకు సంబంధించి, ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నానని ఆయన స్పష్టం చేశారు. భూమి కొనుగోలుకు అనుమతిస్తూ ప్రభుత్వం కూడా తనకు లేఖ ద్వారా అనుమతిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారిగా తాను, ఉన్నత స్థాయి అధికారిగా తన భార్య సుదీర్ఘకాలం ఉన్నతస్థాయి ఉద్యోగంలో ఉన్నామని సోమేశ్ కుమార్ తెలియచేశారు.

## మధ్యాహ్న భోజనం వికటించి 10 మంది విద్యార్థులకు అస్వస్థత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
మధ్యాహ్నం భోజనంలో కనీస పరిశుభ్రతను పాటించకుండా, పురుగుల బియ్యం ఉపయోగించి వండిన ఆహారాన్ని తిన్న పది మంది విద్యార్థులు అస్వస్థతతకు గురైన సంఘటన సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం భోజనంలో బియ్యాన్ని కడగకుండా, పురుగులను వేరుచేయకుండా వంట చేశారు. ఆ భోజనాన్ని తిన్న విద్యార్థులకు వాంతులు అయ్యాయి. కూరగాయల్లో పురుగులు ఉన్నా పారేయకుండా వండి పెడుతున్నారని, దానిని ఉపాధ్యాయులు కూడా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం వలన ఈ ఘటన జరిగిందని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066